01ATP09_01ATP09.qxd 09-03-2023 PM 11:13 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 10 మార్చి 2023 — పేజీలు : 04




## సూర్య ప్రభ.. చంద్ర ప్రభ వాహనంపై
# విహరించిన శ్రీవారు



**కదిరి టౌన్, మార్చి 9 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రదిసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీహరి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి నిత్యకైంకర్యములు ఉదయం పూర్తి చేసుకున్న అనంతరం ఎకాఎకిన స్వామివారిని సూర్య ప్రభ వాహనంపై ఆశీనులను చేశారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు తిరుమాడ వీధుల్లో భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. అనంతరం ఇదే రోజు రాత్రి శ్రీ మహావిష్ణువు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో విహరించి సూర్య, చంద్ర ప్రభల వాహనాలలో కోటి కాంతులు విరాజిమ్మేలా భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. స్వామివారి రథాన్ని ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, సిబ్బంది రాజేష్, భరత్ తదితరులు రథాన్ని లాగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సూర్యుడు, చంద్రుడికి దిశ నిర్దేశం చేసిన శ్రీ మహాశిష్ణువు తామ గమనానికి అనుగుణంగా ఉదయం సూర్యుని కాంతితో, సమస్త జీవకోటి రాశులు తమ జీవన గమనాన్ని ప్రారంభిస్తుండగా రాత్రివేళ చంద్రునిచల్లని కాంతి సమస్థ జీవులకు ఉపశమనం కలిగించే విధంగా శ్రీహరి వాటిని తన ఆదీనంలో ఉంచుకున్నట్లు పురాన గాధలు చెబుతున్నాయి. సూర్యప్రభ చంద్రప్రభ దారులకు ఉభయ దారులుగా కీర్తి శేషులు అంబే శ్రీరామమూర్తి భార్య సుగుణమ్మ, కుమార్తె కీర్తన, భర్త లక్ష్మినారాయణ, కూతురు దేదీత్యలు వ్యవహరించారు. అన్నదానానికి బెంగుళూరు వాస్తవ్యులు శోభ, శ్రీనివాస కుమారులు విరాళం అందించి అన్నదాన సౌకర్యాన్ని కల్పించారు.

## ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నిబంధనలపై
# పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- ఓటర్ స్లిప్‌తోపాటు ఓటరు గుర్తింపు కార్డు తప్పనిసరి
- ఈ నెల 13 తేదిన పోలింగ్
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గటల వరకు పోలింగ్
- రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో**

.ప్రిసైడింగ్ అధికారులు ఈనెల 13వ తేదిన జరిగే శాసనమండలి ఎన్నికల నిర్వహణకి సంబంధించి నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహిస్తున్న రెండవ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రిసైడింగ్ అధజకారులు ఎన్నికల నిర్వహణకు సంబంధజంచిన మెటీరియల్‌లోని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలోనే అధికారులు తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ తీసుకుని వెళ్లే సమయంలో వారికి అందిస్తున్న మెటీరియల్‌ని రిసెప్షన్ కౌంటర్‌లోనే సరి చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారుల తోపాటు ఇతర సిబ్బంది సైతం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లలోనూ మైక్రో అబ్జర్వర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. కాబట్టి వారు వారి పోలింగ్ కేంద్రాల్లోనే మిగతా 4 లో


పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్)కు

మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యతా ఓటు వేసి వేయించి గెలిపించ ప్రార్థన.

ఉన్నత చదువులు ఇంగ్లాండ్‌లో... ప్రజాసేవ రాయలసీమలో...

కరోనా కష్టకాలంలో ప్రాణాన్ని ఫణంగా పెట్టి ఉపాధ్యాయులకు సేవ చేసిన సమాజ సేవకుడు, ఉన్నత విద్యావంతుడు Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్)ను గెలిపించుకుందాం.

ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం.

టీచర్లను కన్ఫ్యూజ్ చేయడానికి అనిల్ అనే ఇంకొక అభ్యర్థితో నామినేషన్ వేయించిన కుట్రదారులకు బుద్ధిచెప్పండి.

నమూనా బ్యాలెట్ పత్రం

| క్రమ సంఖ్య | అభ్యర్థి పేరు | ప్రాధాన్యత ఓటు |
|---|---|---|
| 1 | | |
| 2 | | |
| 3 | | |
| 4 | | |
| 5 | Dr. చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి (రూపాయి డాక్టర్) Dr. Chamala Anil Venkata Prasad Reddy (Rupai Doctor) | 1 నంబర్ ఇక్కడ రాయాలి |
| 6 | | |
| 7 | | |
| 8 | | |
| 9 | | |
| 10 | | |
| NOTA | | |



- పేరు ముందు Dr.
- పేరు తర్వాత రూపాయి డాక్టర్
- ఫోటోలో స్టెతస్కోప్
- సీరియల్ నెం. 5

ఈ 4 గుర్తులు ఉంటాయి.

పోలింగ్ తేది : 13-03-2023

ఉదయం : 8.00 గం॥ నుండి సా॥ 4.00 వరకు


## చైల్డ్ కేర్ లివ్ జిఓలో మార్పులు చేయిస్తా
### పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి



**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త :** చైల్డ్ కేర్ లివ్ జిఓలో మరి న్ని మార్పులు చేపించడానికి తాను కృషి చేస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి **యం.వి రామచం ద్రారెడ్డి** అన్నారు. నంద్యాల జిల్లాలో యం.వి రామ చంద్రా ఒడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆర్నై రోజుల నుం చి నూట ఇర్వై రోజులకు చైల్డ్ కేర్ లీవ్ తీసుకోచ్చామని దానిలో కూడా మార్పులు చేయించి సర్వీసు లో ఏప్పుడైన వాడు కోనేలా జిఓలో మార్పులు చేయిస్తామని హామిఇచ్చారు. మహిళా ఉపాధ్యాయులకు పాఠశాలలో ఇంకా మెరుగైన సౌకర్యాల కోసం తాను కృషి చేస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి **యం.వి రామచంద్రారెడ్డి** అన్నారు. నంద్యాల జిల్లాలో యం.వి ప్రచారానికి మహిళా ఉపాధ్యాయుల నుంచి భారీ మద్దతు లభించినది.. యం.వి రామచంద్రారెడ్డి ప్రచార సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు మీ విజయం తధ్యం అని మా మహిళల మద్దతు మీకే అని **యం.వి రామచంద్రారెడ్డి**కి చెప్పడం కనిపించినది..

**యం.వి రామచంద్రారెడ్డి కి మద్దతుగా యం.వి శ్రీదేవి ప్రచారం :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు ఎంవి శ్రీదేవి ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా కేంద్రమైన కడప నగరంలోని బాలాజీ నగర్ ,చెమ్మిమయపేట, సత్తార్ కాలనీలలో ఆమె యం.వి విజయం కోసం ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోరాటపటిమతో పాటు అధికార, పాలకపక్షాలతో మంచి సత్సంబంధాలు ఉన్న **యం.వి రామచంద్రారెడ్డి**ని గెలిపిస్తే ఇప్పుడు ఉన్న సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ఆమె అన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న యం.వి రామచంద్రారెడ్డి లాంటివారు శాసనమండలిలో ఉంటే ఉపాధ్యాయ వర్గాలకు మరింత మేలు జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు , అపుస్మా నాయకులు పాల్గొన్నారు

## సిపిఎస్ రద్దుకై అనంతపురం నుండి అమరావతి వరకు పాదయాత్ర
### - అనిల్‌కుమార్‌రెడ్డి సంచలన ప్రకటన



సమావేశంలో మాట్లాడుతున్న డా॥ చామల అనిల్

**అనంతపురం, 9 మార్చి, ప్రభాతవార్త**

సిపిఎస్ రద్దుకై అనంతపురం నుండి అమరావతి వరకు పాదయాత్ర చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఈ రోజు నంద్యాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్రతో పాటు ప్రైవేటు టీచర్లకు మినిమం టైంస్కేల్ మరియు ఉద్యోగ భద్రతకై కూడా పోరాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది టీచర్లు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించడం మనందరి బాధ్యత
### - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

అధికారుల సమావేశంలో సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), మార్చి 09, ప్రభాతవార్త**

భవిష్యత్ తరాల పిల్లల ఆరోగ్యం కోసం రెండురోజుల పాటు నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం మనందరి బాధ్యత అని గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆద్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవ జిల్లా కో ఆర్డినేటర్ సమావేశాన్ని కలెక్టర్ బసంత్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని మార్చి 14, 18 తేదీలలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఐటిఐ, పాలిటెక్నిక్, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1నుండి 19 సంవత్సరాల వయస్సులోపు ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ నిర్మూలన, ఆల్బెండోజోల్ 400 మి.గ్రా. మాత్రలను మధ్యాహ్న బోజనం అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో పిల్లల చేత చప్పరించి మింగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న 1,2 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ అర మాత్రను, మూడు నుండి 5 సంవత్సరాలు గల వయస్సు పిల్లలందరికీ 1 మాత్రను ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థలు సర్వశిక్ష అభియాన్ పివో ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మున్సిపల్ శాఖల కమీషనర్లు అన్ని సంక్షేమ శాఖలు బాగస్వాములై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలకు సంబందించి ఎంత మంది విద్యార్థులు ఉన్నారో సంబంధిత నివేదికను శనివారం నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మార్చి 13వ తేది నాటికి ఆల్బెండోజోల్ మాత్రలు అన్ని చోట్లకు చేరేలా డిఎంఅండ్‌హెచ్‌ఓ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల ఎంపిడిఓలు, విద్యాశాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, అందరూ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈ మాత్రలు సేవించడం వల్ల రక్తహీనత నిర్మూలించబడడం, పోషకాహార ఉపయోగకరమని, వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరచడంతో పాటు చదువుపై ఏకాగ్రత నేర్చుకోగల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన నవయువత సమాజం కోసం చిన్నారుల ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ నెల 13వ తేది నాటికి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, ప్రోగ్రాం ఆఫీసర్ కుళ్ళాయి స్వామి, డిసిహెచ్ నివేదిత, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ అధికారులు నిర్మలా జ్యోతి, శివరంగ ప్రసాద్, మోహన్ రావు, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# జేసీ సోదరులపై బైరెడ్డి ఘాటు విమర్శలు

- ప్రజాస్వామ్యం గురించి వారు మాట్లాడటమా అంటూ ఎద్దేవా..! - అనంతలో మేము మొదట గెలిచేది తాడిపత్రే..!



ప్రసంగిస్తున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సభలో మాట్లాడుతున్న యువ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి



బైరెడ్డి ప్రసంగాన్ని కెమెరాల్లో బంధిస్తున్న అభిమానులు



బహిరంగ సభకు హాజరైన జన సందోహం

**తాడిపత్రి, పెద్దపప్పూరు మార్చి9, ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లాలో మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచే మొదటి సీటు తాడిపత్రేనని,తాడిపత్రిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన జేసీ సోదరులు ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడటమా అంటూ శాప్ చైర్మన్, రాష్ట్ర వైసీపీ యువజన సంఘం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వ్యాఖ్యానించారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దపప్పూరులో ఏర్పాటు చేసిన ప్రజా సంక్షేమ యాత్ర ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ సోదరులపై బైరెడ్డి ఘాటైన విమర్శలు గుప్పించారు. మీడియా సాక్షిగా తాడిపత్రికి తానే పెద్ద రౌడీనని ప్రకటించినప్పుడు, వారు అధికారంలో ఉన్నప్పుడే పోలీసు స్టేషన్‌కు తాళాలు వేసినప్పుడు, మా నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకునిగా పర్యటనకు వచ్చినప్పుడు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పుడు ప్రజాస్వామ్యం ఏమైందని ఆయన ప్రశ్నించారు. తాను అభివృద్ధి పనుల్లో కమిషన్లు తీసుకుంటానని నిస్సిగ్గుగా ప్రకటించినప్పుడు, ప్రశాంతంగా ఉన్న తిమ్మంపల్లికి వెళ్లి కక్షలు పెంచాలని చూసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. పెద్దారెడ్డి దెబ్బకు మీ ప్యాంట్లు తడవడంతో ప్రజాస్వామ్యం ఇప్పుడు గుర్తుకు వస్తోందా అంటూ ఎద్దేవా చేశారు. గత 35 ఏళ్లుగా జేసీ సోదరులు రాచరిక పాలన నడిపించారని పెద్దారెడ్డి తాడిపత్రి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక వారి తాత్యా రాజకీయాలు లేవని బైరెడ్డి పేర్కొన్నారు. 70 శాతం మంది తెదేపా నాయకులు మేము గెలిచినా గెలవకపోయినా తాడిపత్రిలో మాత్రం జేసీ సోదరులు గెలవకూడదని మొక్కుకుంటున్నారని, ఎందుకంటే మేము చేసిందే చట్టం, మేము చెప్పిందే న్యాయం అన్నట్లు వ్యవహరించే నియంత స్వభావం వారిదని సిద్ధార్థరెడ్డి విమర్శించారు. చిన్నవారైనా, పెద్దవారైనా ఆప్యాయతగా పలకరించే స్వభావం మన పెద్దారెడ్డిదని ఆయన అన్నారు. ఇటీవల పెద్దారెడ్డి ఓ గొప్పమాట చెప్పారని ఈ రాజకీయ పోరాటంలో నష్టపోతే మీ కుటుంబమైనా నష్టపోవాలి..లేదా మా కుటుంబమైనా నష్టపోవాలి కాని మధ్యలో నా కోసం నీ కోసం అమాయకులైన కార్యకర్తలు, సామాన్య ప్రజలు ఎందుకు నష్టపోవాలని చెప్పడం పెద్దారెడ్డి గొప్పతనానికి నిదర్శనమని బైరెడ్డి పేర్కొన్నారు. జేసీ సోదరులతో పాటు చాలా మంది తెదేపా నాయకులు మా నాయకుడు జగన్ ఎప్పుడు గేట్లు తెరిస్తే అప్పుడు మా పార్టీలోకి దూకేయడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు మా నాయకుడు అంగీకరించకపోవడంతో తిరిగి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

**- ఆ తరం నాయకులను అడిగితే జగన్ పౌరుషం గురించి చెబుతారు..!**

యువ గళం పేరుతో పాదయాత్ర చేస్తున్న తెదేపా నాయకుడు లోకేష్ ఇటీవల మా నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించి మాట్లాడుతూ రాయలసీమ పౌరుషం నీకు లేదా అంటూ విమర్శించడపై బైరెడ్డి వాక్బాణాలు వదిలారు. జగన్‌మోహన్‌రెడ్డి దెబ్బకు రాయలసీమలో పేరుమోసిన పెద్దపెద్ద రాజకీయ నాయకులు, మమ్మల్ని మించిన వారు లేరని విర్రవీగిన ఫ్యాక్షనిష్టులు ఈ రోజు రాజకీయం, ఫ్యాక్షనిజం మానుకొని వ్యవసాయం, వ్యాపారాలు చేసుకుంటున్నారని, అవీ చేతగాక రగ్గుకప్పుకొని పడుకున్నారని, ఇలాంటి వారిని అడిగితే జగన్ మోహన్‌రెడ్డి పౌరుషం గురించి చెబుతారని లోకేష్‌కు హితవు పలికారు. కుప్పం గురించి ఏ మాత్రం పట్టించుకోని చంద్రబాబును అక్కడ ఇన్నేళ్లకు ఇళ్లు నిర్మించుకొని, నెలకు రెండు మిగతా 4 లో

# ఏసిబి చేతికి అవినీతి రెవెన్యూ చేప
### - విఆర్‌ఓ లక్ష్మిదేవిని అదుపులోకి తీసుకున్న అధికారులు





ఏసిబికి దొరికిన విఆర్‌ఓ లక్ష్మిదేవి (ఫైల్‌ఫోటో)

**మడకశిర టౌన్, మార్చి 9 ప్రభాతవార్త**

రొళ్ల మండలం దొడ్డేరి గ్రామానికి చెందిన విఆర్‌ఓ లక్ష్మిదేవి పట్టాదారు పాస్ పుస్తకం కోసం 6వేలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు అడ్డంగా దొరికిపోయింది. వివరాల్లోకి వెళితే ఇలా ఉంది దొడ్డేరి పంచాయితీ పరిధిలోని అప్పేపల్లి గ్రామానికి చెందిన గోవిందరెడ్డి రంగమ్మ దంపతులు అను వంశికంగా వచ్చిన భూమిని ఆ కుటుంబం సాగు చేసుకుంటూ వస్తోంది. అయితే 2006 సంవత్సరంలో రైతు గోవిందరెడ్డి మృతి చెందాడు. ఇతని మృతి తర్వాత అతని భార్యకు భూమి పాసుబుక్కులు ఇవ్వడం జరిగింది. అయితే వీరి కుమారులు తిమ్మారెడ్డి, వెంకటాచలపతిలు పొలం విభాగం చేసుకోవడం కోసం 2-7-2021లో మడకశిర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేశ్వారు. అయితే మీ పేరున పాస్‌బుక్ ఉంటేనే లేదా వన్ బి ఉంటేనే రిజిస్ట్రేషన్ అవుతుందని సూచించడంతో వారు తిరిగి దొడ్డేరి సెక్రెటరీ లక్ష్మిదేవిని సంప్రదించారు. ఆమె వన్‌బి పాస్ బుక్ కావాలంటే 12వేల రూపాయలు డిమాండ్ చేశారు. అయితే మద్యవర్తుల చొరవతో 9వేలకు ఒప్పందం కుదిరించుకుని మూడు వేలు రూపాయలు అడ్వాన్స్ అందించారు. అయితే ఆమె ఎన్ని రోజులైనా పాసుబుక్ ఇవ్వకపోవడంతో ఆమెపై ఒత్తిడి చేస్తే మిగతా 6వేలు ఇస్తేనే పాస్ బుక్ చేస్తానని కరాఖండిగా పేర్కొనడంతో వారు విధిలేనిపరిస్థితిలో ఏసిబిని ఆశ్రయించారు. గురువారం డిఎస్పీ ఆధ్వర్యంలో మెరుపు దాడి చేసి ఆమెను అరెస్టు చేయడం జరిగింది. తిమ్మారెడ్డి వెంకటాచలపతి ఇద్దరూ విఆర్‌ఓకు నగదు అందిస్తుండగా ఏసిబి అధికారులు ప్రత్యక్షంగా పట్టుకుని నగదును ఆమెను అరెస్టు చేయడం జరిగింది. ఏది ఏమైనా రెవెన్యూ అధికారులు అవినీతికి అంతులేకుండా పోతోంది. ఇంత జరుగుతున్నా జిల్లా స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కూడా ఇలాంటి అవినీతి ఆరోపణలకు ఊతమిచ్చినట్లు అవుతుంది. చిన్నచిన్న తప్పిదాలు జరిగినప్పుడు వారికి మెమోలు లేదా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్లనే రెవెన్యూ అధికారుల అవినీతి తారా స్థాయికి చేరిందని చెప్పవచ్చు. ఇటీవల ఏకంగా ఒకరి భూమిని ఒకరికి చేసి ఆ అధికారి సరెండర్ చేసిన వైనం మరొక మునిపే ఈ విషయం చోటు చేసుకోవడం గమనార్హం.

# మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ

అనంతపురం కల్చరల్, మార్చి 9 ప్రభాతవార్త

త్వరలో జరగబోయే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో శారదా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 225 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పోరేటర్ శాంతి సుధ విచ్చేసి ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి చేయూతనందించిన దాతలు రమణకుమార్, సాయి కిషన్, షేక్ వలి బాషాల కుటుంబ సభ్యులు విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్‌ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్న తరుణంలో ప్రతి బాలిక కూడా ఉన్నత చదువులు చదివి సమాజ నిర్మాణంలో తమదైన ముద్రను వేయగలరని ఆశిస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సంలో 10వ తరగతి విద్యార్థుందరూ పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రుల, గురువుల కీర్తి ప్రతిష్టలు పెంచాలని, ఇష్టపడి చదవాలని ఆదరణ సేవా సమాజ్‌ట్రస్టు తరుపున విద్యార్థులను కోరుచున్నా మన్నారు. శారద బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ కిట్లు అందించినటువంటి కష్ట సభ్యులకు హెడ్‌మా స్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శారద స్కూల్ హెడ్‌మాస్టర్ రమాదేవి, రమేష్‌బాబు, 44వ డివిజన్ కార్పోరేటర్ శాంతి సుధ, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తాడిమర్రి లాల్ బాషా, ఉపాధ్యక్షురాలు ముంతాజ్, ట్రెజరర్ షకీలుద్దీన్, అమన్ పాల్గొన్నారు.


విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఎస్కేయూలో అంతర్జాతీయ మహిళల దినోత్సవ సదస్సు

ఎస్కేయూ, మార్చి 9 ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయల యూనివర్సిటీలోని పాలిమర్స్ సైన్స్ విభాగంలోని సెమినార్ హాల్‌లో ఉమెన్స్ స్టడీ సెంటర్ వారిచే అంతర్జాతీయ మహిళల దినోత్స వం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్కేయూ ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, స్పెషల్ గెస్ట్ జి.పద్మావతి, గౌరవ అతిథులుగా రెక్టార్ ఆచార్య మల్లికార్జునరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వి.లక్ష్మయ్య విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పాల్ ఆచార్య ఆర్.జీవన్‌కుమార్, ఆచార్య జి.బాల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఆచార్య జి.శోభ లతలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు జి.శోభలత, అంతర్జాతీయ మహిళా దినోత్సవ రిపోర్టును చదివి వినిపించారు. రెక్టార్ మల్లికార్జున మహిళా సాధికారత గురించి వివరించారు. ఎస్కేయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎంవి. లక్ష్మయ్య మాట్లా దుతూ.. సమా జంలో స్త్రీల ప్రాముఖ్యతను వారి అవసరాలన్ని తెలియ జేశారు. ఆచార్య జి.బాలసు బ్రహ్మణ్యం ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు తెస్తుందన్నారు. ఆచార్య ఆర్.జీవన్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలకు అవకాశం కల్పిస్తే పురుష/లతో సమానంగా రాణిస్తారని అన్నారు. కార్యక్ర మంలో స్పెషల్ గెస్ట్ సీనియర్ అడ్వకేట్ జి.పద్మజ, రాజ్యాంగాన్ని గురించి వివరిస్తూ, రాజ్యాంగంలో పొందుపర్చిన స్త్రీలకు న్యాయ పరంగా ఉన్న హక్కును, చట్టాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భోదన , బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆచార్యులు


మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

## - కస్తూర్భా పాఠశాలలో మహిళా దినోత్సవ వారోత్సవాలు

పామిడి, మార్చి 09 ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ కబర్ది పిలుపుని చ్చారు. స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ కబర్ది ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూర్భా పాఠశాల నందు గురువారం మహిళా దినోత్స వ వారోత్స వాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ కబర్ది మాట్లాడుతూ మహిళలు అందరితో సమానంగా అన్నిరంగాల్లో అభివృద్దిని సాదించాలన్నారు. బాలలపై అఘాయిత్యాలు అధికం అయ్యా యని వాటిని అరికట్టాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాలలపై లైంగిక వేధింపులు జరుగకుండా వాటిని నిర్మూలించటానికి 1098కు ఉచితంగా ఫోన్ చేసి సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఉపాద్యా యులు భోదిస్తున్న విద్యను క్రమశిక్షణతో ఆలకిస్తూ విద్యార్ధినీలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటలో ఉపాద్యాయుల పాత్ర కీలకం అన్నారు. బాల బాలికలు విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు వారిని భారంగా చూడకుండా విద్య నభ్యశించటానికి ప్రోత్సా హన్నిస్తూ మనోస్థైర్యా న్ని ఇవ్వాలన్నారు. 15 ఏళ్ళు దాటిన వెంటనే బాలికలకు వివాహం చేయటం ద్వార ఎదురయ్యే సమస్యలు 18 ఏళ్ళ తరు వాత వివాహం చేస్తే ఎదురయ్యే సమస్యలను వివరి స్తూ బాల్య వివాహాలకు ప్రోత్సా హాన్ని ఇవ్వకండని వాటిని ప్రోత్సహిస్తే చట్టపరంగా శిక్షార్హులన్నారు. బాల్య వివాహాల నిర్మూలను కృషి చేయాలని కోరారు. ఈకార్య క్రమంలో పాఠశాల ఎస్ఓ సౌభాగ్యలక్ష్మి, చైల్డ్‌లైన్ 1098 కో-ఆర్డినేటర్ బాలాజీ, ప్యానల్ అడ్వకేట్ గంగాధర్, కోర్టు సిబ్బంది సాధిక్, పారా లీగల్ వాలంటర్ ఇస్మా యిల్, ఉపాద్యాయ సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ కబర్ది

# వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డిని గెలిపించుకుందాం - జోరుగా వైసీపీ శ్రేణుల ప్రచారం

పామిడి, మార్చి 09 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల స్థానం నుండి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి వేయించి అత్యదిక మెజార్టీతో గెలిపించుకుందామని వైసీపీ నేతలు పిలుపునిచ్చారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల పరిదిలోని దిబ్బసానిపల్లి, రామగిరి, రామగిరి ఎగువ, దిగువతండా, ఎద్దులపల్లి గ్రామాల్లో పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేపట్టిన వైసీపీ నేతలు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, అద్యాపకలు, పట్టభద్రులను కలిసి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలంటూ అభ్యర్థిం చారు. ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యదిక ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి తో రాష్ట్రంలోని పార్టీ పట్ట భద్రులు, ఉపాద్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులందరికీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి శోభా మధుసూదన్‌రెడ్డి, రూరల్ సచి వాలయ కన్వీనర్ ఎన్నారై కుమార్‌రెడ్డి, గుత్తి ఆత్మా కమిటీ చైర్మెన్ సోమశేఖర్, ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్, నాయకులు హరినాథ్‌రెడ్డి, నీలూరు రమణారెడ్డి, బద్రీనాయక్, వీరాంజనేయులు, నారాయణస్వామి, వేణు గోపాల్‌రెడ్డి, సూర్య నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.


వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతున్న వైసీపీ నేతలు.

# రీ సర్వేలో భూమి విస్తీర్ణం సరి చూసుకోండి

## - టిడి గోపినాథ్

రాప్తాడు, మార్చి 9 ప్రభాతవార్త

రైతులు తమ పాసు పుస్తకాలు, రిజిస్టర్‌పత్రాలలో ఉన్న భూమి రీ-సర్వేతో సరి చూసుకోవాలని రీ-సర్వే డిప్యూటీ తహశీల్దారు గోపినాథ్ పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి రెవెన్యూ గ్రామంలో 3 నెలల నుంచి భూ రీ-సర్వే జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. గురువారం సచివలయంలో గ్రౌండ్ వాల్యుయేషన్ రాప్తాడు సర్వేయర్ రామాంజనేయులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు గ్రామంలో 90 శాతం భూరీ సర్వే పూర్తి అయిందని తెలిపారు. నోటీసులు అందించిన ప్రతి రైతు తప్పనిసరిగా పాస్ పుస్తకం తీసుకుని సచివాలయంలోని సర్వేయర్‌లను సంప్రదించాలన్నారు. భాగ పరిష్కారం సబ్ డివిజన్లకు సంబంధించి సమ స్యలను ఉమ్మడిగా వచ్చి పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. 35, 46 పత్రాల మీద రైతులు సంతకాలు చేసేటప్పుడు భూమికి సంబంధించి అభ్య ంతరాలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు అవకా శం ఉందన్నారు. గ్రామంలో కొంత మంది రైతులకు వంక పోరంబోకు, చెక్ డ్యామ్, వాగులకు పాస్ పుస్తకాలు ఉన్నాయి. ఆ భూములు సాగులో లేవు కంపచెట్లు ఉన్నందువలన బీడు భూ ములుగా నిర్ధారించినాము. వాటిని సబ్ డివిజన్లు చేసేందుకు అవకాశం లేదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విజయ్ సర్వేయర్లు శ్రావణ్‌కుమార్, శివకుమార్ అన్సారీ సలీమ్ షెక్షావలి ప్రతాప్, నరేష్, మహిత, ఎరిస్వామి, అనిల్ రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాప్తాడు సర్వేయర్ రామాంజినేయులు

# బిజెపి బలపర్చిన నగరూరు రాఘువేంద్రను గెలిపిద్దాం

## - ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి కుంచపు కార్యదర్శి

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి భారతీయ జనతా పార్టీ బలపర్చిన నగ రూరు రాఘువేంద్రను గెలిపి ద్దామని ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి కుంచెపు గంగాధర్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూ ల్, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటింటికీ వెళ్లి బిజెపి బలపర్చిన నగరూరు రాఘవేం ద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీనివాసులు, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నిక ప్రచారం చేస్తున్న బిజెపి నేతలు

# వివాహానికి ఆర్థిక సాయం

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో నివాసం ఉంటున్న రాణిశ్రీ యల్లప్ప కుమారుడు గంగప్ప వివాహా నికి గురువారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ. 10వేలు ఆర్థిక సాయం అందించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నిరుపేదల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోష కరమని, వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, సోము తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

# ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల కోసం చలివేంద్రం ఏర్పాటు

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ ్స కళాశాలలో విద్యార్థుల కోసం స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కళాశాల ప్రిన్సి పాల్ డా.ఎంఆర్ దివాకర్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ మాట్లాడుతూ.. ఈ చలివేంద్రాన్ని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయడం వల్ల ఎస్కేయూ, ఆర్ట్ ్స కళాశాల సెమి స్టర్ ఎగ్జామ్స్ జరుగుతున్న సందర్భంగా విద్యార్థుల దాహాన్ని తీర్చేం దుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా స్టాఫ్ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ సోమశేఖర్, అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల ఏఓ రమణ, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ మల్లికార్జున మృతదేహానికి అంత్యక్రియలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ మల్లికార్జున (పిసి 2081) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈయన మృత దేహానికి గురువారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సందర్శన నిమిత్తం ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన తోడేళ్లగడ్డ పల్లి తన నివాసంలో మృతదేహాన్ని ఉంచారు. అనంతరం అదే గ్రామంలో సొంత పొలంలో అంత్యక్రియలు నిర్వహించారు. 2013 బ్యాచ్ నకు చెందిన మల్లికార్జునకు భార్య అశ్విని, కూతురు ఉన్నారు. బుధ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇతను చనిపోయారు. ఈ అంత్యక్రియలు కార్యక్రమంలో ఆర్ఐ టైటాస్, తనకల్లు ఎస్సై రాంభూపాల్, ఆర్ఎస్ఐలు చంద్రశేఖర్, వెంకటే శ్వరరావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

# యోగా చేయటం ద్వార సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారు

## - ప్రభుత్వ ఆయుర్వేధ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి

పామిడి, మార్చి 09 ప్రభాతవార్త

యోగా చేయటం ద్వార సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని అందువల్ల ప్రతిఒక్కరూ వయసుతో సంబంధం లేకుండా యోగా చేయాలని ప్రభుత్వ ఆయుర్వేధ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి పిలుపునిచ్చారు. స్థానిక గాయత్రీకాలనీలోని మెప్మా మహిళా సమాఖ్య నందు గురువారం యోగా, ఆయుర్వేద వైద్య విధానంపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించిన ప్రభుత్వ ఆయుర్వేధ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి వైద్యశిబిరాన్ని నిర్వహించి వైద్యసేవలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుడు పుట్టుక పూరం నుండే ఆయుర్వేద వైద్యం అందుబాటులో ఉందన్నారు. ధీర్ఘ కాలిక వ్యాధులకు ఆయుర్వేద వైద్యం శ్రీరామరక్ష అని అన్నారు. మానశిక, శారీరక వత్తిడి కారణంగా మనిషికి రోగాలు సంబవిస్తా యని తెలియజేస్తూ శారీరక మానశిక వత్తిడిని తగ్గించుకోవటానికి ప్రతిఒక్క రూ యోగా చేయాలని సూచించారు. యోగా శిక్షకురాలు సంధ్య మాట్లాడుతూ యోగా మానసిక వత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంపొందిస్తుందన్నారు. యోగా ఆవశ్యకత, ఆహార వ్యవహారాల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. ఈకార్యక్ర మంలో మెప్మా టిఎంసి చంద్రశేఖర్, ఆర్పీ లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


యోగాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కృష్ణవేణి.

# అజయ్‌ఘోష్ కాలనీలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు

## రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలోని అజయ్ ఘోష్ కాలనీలో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు వర్ష కాలంలో తీవ్ర ఇబ్బం దు లు పడుతుండంతో ఈ విషయం ఎమ్మె ల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి పోవ దంతో ఆయన వెంటనే అజయ్ ఘోష్ కాలనీలో డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అజయ్ ఘోష్ కాలనీలో డ్రైనేజీకా లువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.


డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

# గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

## రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని ప్రజలు ఎవరు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. రుద్రంపేట పంచాయితీలోని కొండవీటి గోవర్దన్ నగర్‌లో నూతన తాగునీరు పైపులైన్ పనులు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కడా రాకుండ చూడాలని ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయి తీలోని కొండవీటీ గోవర్దన్ నగర్‌లో నూతనంగా పైపులైన్ వేయించి కాలనీలోని ప్రజలకు తాగునీటీ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


పైపులైన్ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

అనంతపురం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

ఈ నెల 13న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని తెలుగు మహిళా నగర అధయక్షురాలు విజయశ్రీరెడ్డి కోరారు. గురువారం 6వ రోడ్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికలలో దోపిడి సొమ్ముతో ఓటర్లను ప్రలోభ పెట్టి అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు పి.విజయశ్రీ, ఏరియా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, 46వ డివిజన్ ఎక్ ్స కార్పోరేటర్ సరల, ప్రచారంలో పాల్గొన్నారు. 42వ డివిజన్ అధ్యక్షుడు బోయ రాము, ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రామాంజినేయులు, శ్రీనివాసులుకుమార్, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు తెర లేపారు

## - నాపై 22 రాజకీయ, వ్యక్తిగతంగా అక్రమ కేసులు బనాయించారు

## - తేదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

అనంతపురం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా నాయకులు బోగస్ ఓట్లు వేసుకోవడానికి కుట్రపన్నారని పేర్కొన్నారు. గురువారం అనంతపురం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని సంక్షేమా లు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఇలాంటి తప్పుడు ఆలోచనలు ఎందుకు చేస్తోం దని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఓటు నమోదు చేసుకోలేదు. అందరిని ఓటు వేయాలని అడిగే హక్కు లేదన్నారు.పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచన చేయాలని కోరారు. ఈ అరాచక పాలనకు స్వస్తి పలకనడానికి మొదటి మెట్టు పట్టభద్రుల నుంచే మొదలు కావాలని పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి

# క్రమశిక్షణతో విద్యనభ్యశిస్తూ మంచి ఫలితాలను సాధించండి

## - జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం

పామిడి, మార్చి 09 ప్రభాతవార్త

విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్య నభ్యశిస్తూ మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకో వాల్సిన అవసరం ఎంతైనా వుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సా యిరాం పేర్కొన్నారు. నైట్ విజన్ కార్యక్రమంలో బాగంగా జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.సాయిరాం గురు వారం రాత్రి మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఉన్నటువంటి విద్యార్థుల గృహాలకు వెళ్ళి విద్యార్థులు విద్యనభ్యశిస్తున్న తీరుపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్నందున మీరంతా సమయాన్ని వృధా చేయకుండా టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ కష్టపడి చదువగలుగుతే 'పది' పరీక్షల్లో సునయాసంగా మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని సూచించారు. పాఠశాలలో మౌళిక సధుపాయాలు, ఉపాద్యయ సిబ్బంది విద్యాభోదనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఆయన విద్యార్థుల నోట్‌పుస్తకాలను పరిశీలించారు. ఇదేక్రమంలో గృహాల్లో విద్యార్థులు బాగా చదువుతున్నారా.. అంటూ వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకెళ్తున్న సమాజంలో విద్యలో రానిస్తేనే భవిష్యత్తు ఉంటుందని అందువల్ల విద్యార్థులంతా ఒక ఉన్నతమైన లక్ష్యంతో విద్య నభ్యశించటం ద్వార మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకో వచ్చని ఆధిశగా ముందుకు సాగాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.సాయిరాం కోరారు. ఎంఈఓ జయా నాయక్, ఏఎంఓ హరికృష్ణ, ఏపిఓ నారాయణస్వామి, టిసి ఉన్నత పాఠశాల ఉపాద్యాయుడు రామాంజనేయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రలు తదితరులు పాల్గొన్నారు.


నోటుపుస్తకాలను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం.

# పలు వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు

రాప్తాడు, మార్చి 9 ప్రభాతవార్త

మండలంలోని పలు వివాహ వేడుకలకు రాప్తాడు నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణ రెడ్డిలు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.


నూతన వధువరులతో వైకాపా నాయకులు

# మనేరుకొండమ్మకు ఘనంగా సన్మానించిన వైసీసీ జిల్లా అధ్యక్షులు

బుక్కరాయసముద్రం, మార్చి 8 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సుందర్ నగర్ కు చెందిన వైసీపీ రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి మనేరికొండమ్మ తోపాటు ఇతర మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్బంగ బుదవారం అనంతపురం వైసీపీ జిల్లా కార్యలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య శాలవా,పుష్ప గుచ్చతో ఘనంగ సన్మానించారు.ఈ సందర్బంగ ఆయన స్త్రీ మూర్తిగురించి కొన్ని వ్యాలుచేశారు. స్త్రీలేక పోతే జనంలేదు, స్త్రీలేకపోతే గమనంలేదు, స్త్రీలేకపోతే గమ్యంలేదు,స్త్రీలేకపోతే సృష్టిలో జీవంలేదు, స్త్రీలేక పోతే అసలు మనుగడేలేదు,స్త్రీలను గౌరవించండి వారిని గుర్తించండిని వారికి అంతర్జాతీయ మహిళాదినోత్స వం శుభాకాంక్షలు తెలియజేశారు.


మనేరికొండమ్మను సన్మానిస్తున్న వైసీసీ జిల్లా అధ్యక్షులు పైలానరసింహయ్య

# వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించుకుందాం

బుక్కరాయసముద్రం, మార్చి 9 ప్రబాతవార్త

వైసీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి వెన్నపూస రవీంద్రారెడ్డి కి మొటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులను ఓటువేయాలని జడ్పిటీసీ నీలం భాస్కర్ అన్నారు.గురువారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని శిద్దరాంపురం, పసులూరు, ఏడావుల పర్తి గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయపరెడ్డి, లక్ష్మినారాయణ, ముత్యాశీన,పార్వతి,పూరంగనాథ్,డీలర్ భాస్కర్, జంతులూరు రామ్మోహనరెడ్డి, చంద్రమోహన్, జగదీష్‌రెడ, కొండన్న,శివా తదితిరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు వైసీపీనాయకులు

# పట్టభద్రుల సమస్యలపై పోరాడే భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని చూసి ఓటెయ్యండి

అనంతపురం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆదే శాల మేరకు అనంతపురం పట్టణం ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచన మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్ గుర్రం నాగభూషణం సలహా మేరకు గురువారం ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్బంగా పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ ఏరియా ఇన్‌చార్జ్ అండ్ టిడిపి డాక్టర్ సెల్ స్టేట్ సెక్రెటరీ డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్, 21వ ఏరియా ఇన్‌చార్జ్ చెరుకు తోట పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టీడీపి నాయకులు

# వైఎస్ఆర్ యంత్ర సేవా పరికరాల తనిఖీ

## - గుత్తి ఏడిఏ నారాయణనాయక్

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి రైతు సం ఘంకు అందించిన వైఎస్ఆర్ యంత్ర సేవా పరికరాలను గురువారం గుత్తి ఏడిఏ నారాయణ నాయక్, ఏడిసిసి బ్యాంకు అధికారి సునీత తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు రైతులకు అందిన పరికరాలు, వాటి వివరాలను తనిఖీలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ, తరిమెల కల్లుమడి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే శింగనమలలోని ఎరువుల దుకాణాన్ని ఏఈఓ కృష్ణభగవాన్ పరిశీలించి ఎరువుల అమ్మకాలపై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిదనవాడ గ్రామ సర్పంచు శ్యామలమ్మ, నారాయణరెడ్డి, అన్ని రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


వ్యవసాయ సిబ్బందితో సమావేశమైన ఏడిఏ

# ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో నోటీసు బోర్డులపై ఉచిత విద్య హక్కు చట్టం నోటిఫికేషన్ ఉంచాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త

ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో నోటీసు బోర్డులపై ఉచిత విద్య హక్కు చట్టం నోటిఫికేషన్ ఉంచాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లాప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. విద్య హక్కు చట్టం 2009 ప్రకారం ఉచిత విద్య పథకాన్ని నీరు గారుస్తు తల్లిదండ్రులకు అవగాహన, మీడియా ద్వారా ప్రకటన, ప్రచారం చేయకపోవడం పట్ల జిల్లా మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టం 2009 అనుసరించి కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు, ఐబి/ఐసి ఎస్‌సి/సిబి ఎస్‌ఈ పాఠశాలల్లో ఉచిత విద్య అందించేందుకు రాష్ట్రంలో నోటిఫికేషన్‌ను 2023 మార్చి 4వ తేది విడుదల చేసిందన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ 2023 మార్చి 6వ తేది నుంచి ప్రారంభమైందన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I. Vutukur Narasaya Krishna Reddy (old-Name) S/o Vutukur Narasaiah H.No. 21-9-40-1, Temple street, S. Sadlapalli, Beside up school. Hindupur -515201 Anantapur (Dist) [AP]. Changing My name from Vutukur Narasaya Krishna Reddy [old name] to **Vutukur Narasaiah Krishna Reddy** [New Name]. Hence-forth I am being Called as **Vutukur Narasaiah Krishna Reddy** for all purposes.

(TH_ATP)

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా M.CHANDRA SEKHAR, S/o M.JAYANNA, H.No.1-164-H, NANDYALA ROAD, TADIPATRI(M), ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైములు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

This Property holder Name : M.CHANDRA SEKHAR

SY NO: 183-1 Total: 105 Cents

The property is situates in SAJALADINNE (V) with the following particulars.

DOC NO: 1714/2021

East: Public Road, South: Land gifted to M.Kalama, North: Land of Ramadevi West : Land of Gowri naidu.

C.RAMESHNATH REDDY (Advocate), TADIPATRI

04ATP09_04ATP09.qxd 09-03-2023 PM 11:01 Page 1



## వై.రాంపురంలో నూతన రథాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

### - శ్రీ ఎర్రితాతస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని కౌకుంట్ల పంచాయతీ పరిధిలోగల వై.రాం పురం గ్రామంలో శ్రీ ఎర్రితాతస్వామి వారికి నూతనంగా దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో తయారు చేయించిన రథాన్ని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పరిశీలించారు. గురువారం నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకాగా ఈనెల 11న బ్రహ్మ రథోత్సవం జరుగనుంది. ఇందులో భాగంగా ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే స్థానికులతో కలిసి శ్రీ ఎర్రితాతస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. అనంత రం తుది మెరుగులు దిద్దుకున్న స్వామివారి నూతన రథంను పరిశీలించారు.



రథాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్



శ్రీ ఎర్రితాత స్వామిని దర్శించు కొంటున్న ఎమ్మెల్యే

## తిరువీధులను పరిశీలించిన ఎమ్మెల్యే

కదిరి, మార్చి 9 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి తిరుమాడ వీధులను ఆలయ పాలక మండలి చైర్మన్, ఈఓ మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో కలిసి తిరుమాడ వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్చి 13వ తేదిన సోమవారం అంగరంగ వైభవంగా జరిగే బ్రహ్మోత్సవానికి(తేరు) ఏర్పాట్లను ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిరుమాడ నాలుగు వీధులలోనూ ఎమ్మెల్యే ఆసాంతం తిరిగి రథగమనానికి వీధులలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారుల తో చేయించారు. రథోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగ కుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికా రులను ఆదేశించారు. మరీ ముఖ్యంగా రథగమనాన్ని భక్తులు లాగే సమయంలో డ్రైనేజీ కాలువలు, ఇళ్ల వద్ద నిర్మించిన మెటుకులు తదితర వాటిని తొలగించాలని, ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ పాలక మండలి చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, ఈఓ పట్టెం గురుప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, సిఐ సూర్యనారాయణ, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తిరువీధులను పరిశీలించిన ఎమ్మెల్యే

## ఏప్రిల్ 15 నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, మార్చి 09, ప్రభాతవార్త

ఏప్రిల్ 15వ తేది నాటికి జగనన్న శాశ్విత భూహక్కు భూరక్ష, పథకం క్రింద రీ సర్వే ప్రక్రియను పూర్తి చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వివరించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూహక్కు, భూరక్ష పథకం రీసర్వే, మ్యూటేషన్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్ఎ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్, కమీషనర్ సిద్దార్థలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిల్లా నుండి కలెక్టర్ బసంత్‌కుమార్, ల్యాండ్ సర్వే ఎడి రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, ఈ పథకం క్రింద మొదటి విడతలో క్రింద 26 గ్రామాల్లో, రెండవ విడత క్రింద 25 గ్రామాల్లో రీ సర్వే చేపట్టడం జరిగిందని, ఆయా గ్రామాల్లో ఏప్రిల్ 15నాటికి రీ సర్వే ప్రక్రి యను క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను అధిగమించి పూర్తి స్థాయిలో చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి గ్రౌండ్‌టు థింగ్ చేపట్టేలా చూస్తు న్నామ న్నారు. దీనిపై సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ, రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో నిర్దేశించిన గడువులోగా గ్రౌండ్ టు థింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.





వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

## ఒకే నెంబర్‌తో 76 ఓట్లు నమోదు

### - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లు - ప్రలోభాలకు తెరలేపిన అధికార పార్టీ - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

ఒకే నెంబర్‌తో 76 ఓట్లు నమోదు చేశారని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. గురువారం అనంతపురం అర్బన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచ కాలకు అక్రమాలకు నిలయంగా ఏపి మారిందన్నారు. జగన్‌మోహ న్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమ య్యాయ న్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో భారీగా దొంగ ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. 9989453533 అనే నెంబర్‌తో 76 ఓట్లు నమోదు చేశారని ఆధారాలతో సహా మీడియాకు వివరించారు. పదో తరగతి పాస్‌కాని వారిని కూడా ఓటర్లుగా నమోదు చేసి అక్రమాలకు తెరతీశారని పేర్కొన్నారు. శాసన మండలి ఎన్నికలలో అధికార దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడుతోందన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితీగా ఎన్నికలు జరిపే బాధ్యత ఎన్నికల సంఘానికి ఉందని, దొంగ ఓట్ల అంశాన్ని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తా మన్నారు. వివాదరహితుడు అందరికీ అందుబాటు లో ఉండేవాడు, తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని గ్రాడ్యుయేట్ అభ్యర్థులను కోరారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రాష్ట్ర పరిశీలకులు బోల్ల సతీష్ బాబు, చెల్లుబోయిన శ్రీనివాస్, ఆళ్ల గోవిందు, పెంకే శ్రీనివాసబాబా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

## చైతన్యంతోనే ఆర్థిక స్వావలంబన

### - మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - సబ్ కలెక్టర్ కార్తిక్



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కార్తిక్



ప్రశంసా పత్రాలు అందిస్తున్న సబ్ కలెక్టర్

పెనుకొండ, మార్చి 9 ప్రభాతవార్త

మహిళలు చైతన్యంతో ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తిక్ పేర్కొన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం భువన విజయం సమావేశ భవనంలో పెనుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ ఏర్పాటు ఏసిన పలు రకాల స్టాళ్లను సబ్ కలెక్టర్ తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పురుషులతో సమానంగా ఉన్నత ఉద్యోగాలు, రాజకీయాల్లో ఎందరో మహిళలు రాణిస్తున్నారన్నారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు ముందడుగు వేయాలన్నారు. ఉత్తమ సేవలందించిన పలువురికి సబ్ కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదు - మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, మార్చి 09 ప్రభాతవార్త,

ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు అడిగే హక్కు లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నల్ల మాడ, యర్ర వంకపల్లి, చారు పల్లి, రెడ్డిపల్లి, పాతబత్త పల్లి పంచాయితీలలో పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమి రెడ్డి రాంగో పాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజా ర్టితో గెలిపిం చాలని కోరారు. ఈ సందర్భంగా పల్లెరఘు నాథరెడ్డి మాట్లా డుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు లేదన్నారు. 2020 జనవరి 24న శాసనసభలో మండలని రద్దు అని ప్రకటించి నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడం రెండు నాలుకల ధోరణకి స్పష్టమవుతు ఒదన్నారు. పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యో గుల, పేదల సంక్షేమం కోసం పనిచేసే టీడీపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విద్యావేత్త అని అలాంటి వ్యక్తిని చట్ట సభలకు పంపిణ యెడల నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల జీతాల సమస్యలు, ఫెంచన్ దారు లకు రావాల్సిన రాయితీలు సకాలంలో వచ్చే విధంగా చట్ట సభలో గళం వినిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శం కర, మాజీ ఎంపిపి బ్రహ్మానం దరెడ్డి, గెన్‌రెడ్డి, అబ్బాస్, మాజీ డీలర్ శంకర్, ఐటీడీపీ మహేష్, ప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి పల్లె

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయంతో వైసిపి పాలనకు చరమగీతం

### - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, మార్చి 9, ప్రభాతవార్త :

శాసనమండలి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయంతో వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ నాలుగేళ్ల పాలనలో ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, యువతీయువకులు తీవ్ర కష్టనష్టాలకు గురై విసిగి వేసారిపోతున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చి ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందని పరిస్థితులను సృష్టించాడన్నారు. దీంతో వారి పిల్లల స్కూల్ ఫీజులు, ఇఎమ్ఐలు చెల్లించలేక సతమతమవుతున్నారన్నారు. ప్రతి యేటా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ క్యాలెండ్ విడుదల చేసి ఉద్యోగాలు కలి ్పస్తామని మభ్యపెట్టి వారి సంక్షేమాన్ని గాలికి వదిలేశాడన్నారు. ఉద్యోగులు, విద్యావం తులు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సైందువుడిలా అడ్డుపడుతున్న జగన్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. పల్లె వెంట మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, నల్లమాడ కన్వీనర్ మైలే శంకర, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, టిఎన్‌టియుసి నిజాం, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, తెలుగు యువత జయచం ద్రారెడ్డి, కొండే ఈశ్వరయ్య, జెరిపిటి ప్రసాద్, నాయకులు బ్రహ్మానందరెడ్డి, మండోజి ఆరీఫ్‌ఖాన్, షాను, అబ్బు, షాను, నాగరాజు, సుధాకర్, ఎస్సీ సెల్ అంజినప్ప తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

## రాయలచెరువులో రాష్ట్ర శాప్ అధ్యక్షులు బైరెడ్డి పర్యటన

యాడికి, మార్చి 9 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో గురువారం రాష్ట్ర శాప్ అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కొంతసేపు అభిమానులతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమయాత్రలో భాగంగా గురువారం పెద్దపప్పూరులో నిర్వహించిన బహిరంగసభకు ఆయన కూడా హాజరయ్యారు. నంద్యాల నుండి రోడ్డు మార్గంలో రాయలచెరువు మీదుగా పెద్దపప్పూరుకు బైరెడ్డి వస్తున్నారనే వార్త అభిమానులకు తెలియడంతో పెద్దఎత్తున రాయలచెరువు గ్రామంలోని నగరూరురోడ్డులో గుమికూడారు. బైరెడ్డి వచ్చిన వెంటనే అభిమానులు టపాసులు పేల్చుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక నాయకులు బైరెడ్డికి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అనంతరం బైరెడ్డి పెద్దపప్పూరుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచు తలారి అరుణ నాగేష్, వైస్ఎంపిపి హసీనా బేగం, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్ బాబు, నగరూరు బ్రహ్మానందరెడ్డి, తలారి నాగేష్, రషీద్, తలారి శివయ్య, మోటుపల్లి రవికాంత్, సర్పంచులు పద్మనా భరెడ్డి, శివ, సంజీవ రాయుడు, ఉప్పర రంగనా థ్, మహేంద్ర, జిలాన్‌బాషా, రామసుబ్బయ్య, చందన వెంకటరామిరెడ్డి, కోన జగదీశ్వర్‌రెడ్డి, గుడిపాడు చలమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రాయలచెరువులో పర్యటిస్తున్న బైరెడ్డి, మహిళా ప్రతినిధులు

## మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం.. ఉద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీని ఆదరించండి

### - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 9 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కా ంగ్రెస్ పార్టీ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా గురువారం నగరంలోని పలు సచివాలయాలలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఉద్యోగులను కలిసి వైసిపి అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మీ తోపాటు మీ కుటుంబీకులతో మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి ఆదరించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే ఒకే నోటిఫికేషన్ ద్వారా 1.36లక్షల పోస్టులను సచివాలయాల ఏర్పాటు ద్వారా తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఉద్యోగులు, పట్ట భద్రులు, మేధావులు, యు వత వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. ప్రచార కార్యక్ర మంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డితోపాటు పలువురు కార్పోరేటర్లు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డిని గెలిపించుకుందాం

### - పెరుమాళ్ళ జీవానందరెడ్డి

పామిడి, మార్చి 09 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించుకుందామని ఆపార్టీ నాయకులు, పిజెఆర్ ట్ర స్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గజరాంపల్లిలో గురువారం పట్టభద్రులను కలిసిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో జగనో ్మహన్‌రెడ్డి ప్రభుత్వం అరాచక పాలనను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ మంటగలుపుతోందని విమర్శించారు. విద్యావంతులకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదిశగా చర్యలు చేపట్టకపోవటంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. పాలకుల నిర్లక్ష విధానాలతో ప్రజలు జీవించే హక్కును కోల్పోతున్నారన్నారు. విద్యావంతులు చైతన్యమై టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటును వేసి వేయించి గెలిపించి వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, నాయకులు మారుతీ వరప్రసాద్‌రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, రామలిం గారెడ్డి, శ్రీరాములు, సంజీవ, బాలిరెడ్డి, గోవిందు, సురేష్, నాగిరెడ్డి, రాజారెడ్డి, బాషా, చాంద్, రామవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న పెరుమాళ్ళ

## బళ్లారి బీజేపీ అభ్యర్థిగా కోనంకి రామప్ప?

### - సిట్టింగ్ ఎమ్మెల్యేకు కాకుండా కొత్త వారికి పార్టీ హైకమాండ్ అవకాశం

బళ్లారి, మార్చి09, ప్రభాతవార్త ; బళ్లారి సిటీ అసెంబ్లీ క్షేత్రానికి బీజేపీ హైకమాండ్ కొత్త వారికి అవకాశం ఇవ్వనున్నట్లు పార్టీవర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే పార్టీ హైకమాండ్ పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి టికెట్ ఇవ్వకుండా పార్టీలో సేవలు అందిస్తున్న ప్రజా దరణ గల వ్యక్తుల్ని గుర్తించి అటువంటి వారికి టికెట్ ఇవ్వాలని హైక మాండ్ యోచిస్తున్న నేపథ్యంలో బళ్లారి క్షేత్రంలోనూ ఈమార్పు తప్పనిసరి అని తెలుస్తోంది. కేఆర్‌పీపీ పార్టీ స్థాపించిన గాలి జనార్దన్‌రెడ్డికి సోదరుడైన గాలి సోమశేఖర్‌రెడ్డి బీజేపీలోనే తాను కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ నుంచే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. బళ్లారి క్షేత్రం నుంచి గాలి జనార్దన్‌రెడ్డి భార్య లక్ష్మిఅరుణ కేఆర్‌పీపీ అభ్యర్థిగా పోటీ చేస్తుండడం ఖరారయ్యింది. ఇప్పటికే లక్ష్మిఅరుణ నగరంలోని వివిధ వార్డు ల్లో విస్తృత ంగా పర్యటన చేపట్టి మహిళలను కలుసుకుని తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తుండడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో మహిళా ఓటర్‌లకు చీరలు పంపిణీ కార్యక్రమం కూడా లక్ష్మిఅరుణ చేపట్టింది. లక్ష్మిఅరుణకు వెన్నంటిగా కూతురు బ్రాహ్మణి కూడా తల్లితో పాటు ప్రచారం చేపట్టారు. ఇది గమనించిన బీజేపీ పార్టీ హైకమాండ్ నాయకులు జీర్ణియించు కోలేక పోతున్నారు. గాలి సోమశేఖర్‌రెడ్డికి మళ్లీ బీజేపీ టికెట్ ఇచ్చి అభ్యర్థిగా నిలబడితే కేఆర్‌పీపీ పార్టీ నుంచి సొంత మరదలు ప్రత్యర్థిగా బరిలో ఉండడం బాగుంటుందా? అనే యోచనలో పడినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో పార్టీ నేతలు ప్రత్యా మ్నాయంగా పార్టీలో ఉన్న కొందరు సీనియర్ నాయకులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా నగరంలో కమ్మ సమాజానికి చెందిన బీజేపీలో సీనియర్ నాయకుడిగా ఉన్న కోనంకి రామప్పను బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దింవాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గం ప్రజల మద్దతు కూడగ ట్టుకునేందుకు అదే సమాజానికి చెందిన నాయకుడని, బీజేపీ టికెట్ ఇచ్చి అభ్యర్థిగా పోటీలో నిలబెట్టాలన్న తలంపుతో ఉన్నట్లు సమాచారం. కోనంకి రామప్ప కుమారుడు ఇప్పటికే నగరంలోని 10వ వార్డు బీజేపీ కార్పొరేటర్‌గా గెలుపొంది వార్డులో అనేక అభివృద్ధి కార్యాలను ఉత్తమరీతిలో చేపట్టి ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నాడు. కోనంకి రామప్ప పట్ల జిల్లా బీజేపీ నాయకుల్లో పలువురు హైకమాండ్ నాయకులకు రామప్ప పేరును సూచించినట్లు తెలిసింది.



కోనంకి రామప్ప

## వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన ఆర్.జె.రత్నాకర్



దేవాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తిటౌన్, మార్చి 09, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మిసమేత వెం కటేశ్వర స్వామి దేవాల యాన్ని శ్రీ సత్యసాయి సెంట్ర ల్ ట్రస్ట్ సభ్యులు ఆర్.జె. రత్నాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లి గ్రామంలో పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఈ సందర్భంగా ఆ ఆలయంలో గత రెండు రోజులుగా ప్రత్యేక పూజలు హోమాలు చేశారు. ఈ ఆలయ నిర్మాణానికి ఆ గ్రామస్తులు వారి వారి స్థాయికి తగ్గ స్తోమతతో విరాళాలు ఇచ్చి అలాగే దాతల దగ్గర నుండి విరాళాలు సేకరించి ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. రాబోయే రోజులలో ఈ ఆలయాన్ని మరింత అభావృద్ధి చేసేందుకు అందరి సహాయ సహకారాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయాన్ని పునర్నిర్మించడంలో సహకరించి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెక్‌లిస్టు ఆధారంగా 30రకాల వస్తువులను తప్పనిసరిగా పంపిణీ చేయండి





ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 09, ప్రభాతవార్త ప్రతినిధి

పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు చెక్‌లిస్ట్ ఆధారంగా సూచించిన దాదాపు 30 రకాల వస్తు సామాగ్రిని తప్పనిసరిగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రా నుండి పంపిణీ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో పోలింగ్‌కేంద్రాల వారీగా సిద్ధం చేస్తున్న పోలింగ్ మెటీరియల్, కలెక్టరేట్‌కు చేరుకున్న బ్యాలెట్ పేపర్ల జంబో బ్యాలెట్ బాక్సును జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారునీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్ నుండి సిద్ధం చేసి తరలిస్తున్న పోలింగ్ మెటీరియల్ ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలకు చెక్‌లిస్ట్ మేరకు అందేలా చూడాలన్నారు.ఇప్పటికే పోలింగ్ మెటీరియల్ ఉపాధ్యాయ నియోకవర్గ పోలింగ్ కేంద్రాలకు గులాబి రంగు, పట్టభద్రుల నియోజకవర్గ పోలింగ్ కేంద్రాలకు తెలుపు రంగు బ్యాగులలో సిద్ధం చేసిన పోలింగ్ మెటీరియల్‌ను కలెక్టర్ చెక్‌లిస్టు ఆధారంగా ప్రతి వస్తువును చెక్ చేసి పలు సూచనలు చేశారు.

## ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

( మొదటి పేజీ తరువాయి ) ఉండాలని, ఎక్కడ బయట తిరగరాదని తెలిపారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఎక్కడ ఉంచాలో చూసుకోవాలని అక్కడ తగిన వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉదయం ఏడున్నర గంటలకల్లా పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలకు పంపాలని అభ్యర్థులకు చెప్పడం జరిగిందన్నారు. అంతకు ముందే పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని విధాలా సన్నద్ధమై ఉండాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు వచ్చాక వారికి బాలెట్ బాక్సులు చూపించి, ఖాళీగా ఉందని ధ్రువీకరించి, డిక్లరేషన్‌లో వారితో సంతకం తీసుకుని సీల్ చేయాలన్నారు. ఈ నెల 13వ తేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వచ్చే ఓటర్లను అనుమతించాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో అంతలోపు క్యూలో నిలబడి ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి వారికి మాత్రమే ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా, ఎలోటు వేయాలో తెలిపే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లుఓటర్ స్లిప్పుతోపాటు ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఓటు వేయడం కోసం రెండు కాంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సు ఒకటే ఉంటుందన్నారు. ఓటర్ కంపార్ట్‌మెంట్‌కి వెళ్లి తనకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో అంకెలు వేసి, బ్యాలెట్ పేపర్‌ను సక్రమంగా మడిచి బ్యాలెట్ బాక్సులోకి వేయాలన్నారు. ఓటు పోలింగ్ కేంద్రంలోని వచ్చేటప్పుడు తన తోపాటు సెల్‌ఫోన్ తీసుకు రాకూడదని తెలిపారు. పిఓ ఇచ్చిన పెన్‌తో బ్యాలెట్ పేపర్‌లో ప్రాధాన్యత అం కెలను వేసి తిరిగి ఆ పెన్ను ను అధికారికి అప్పగిం చే లా సిబ్బంది తగిన జాగ్ర త్త వహించాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సీలింగ్, ఇతర మెటీరియల్ ప్యాకింగ్ చేసుకోవాలన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీ ల్ అకౌంట్, పిఓ డైరీ, సక్రమంగా సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యా లెట్ పేపర్లు ఎన్ని ఉన్నాయి..? ఎన్ని వాడారు.. వాడనివి ఎన్ని పరిశీలించి బ్యాలెట్ పేపర్ అకౌంట్‌తో పాటు సరి చూసుకోవాలన్నారు. పిఓ డైరీ సక్రమంగా పూరించి ఉండాలన్నారు. ఫార్మాట్‌లన్ని సక్రమంగా పూరించాలన్నారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరె క్టర్, ఎన్నికల శిక్షణ అధికారి నరసింహారెడ్డి, ఎన్నికల నిర్వహణపై పవర్ పా యింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డిఆర్ఓ గాయత్రి దేవి, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డిఓలు ఏ.నిశాంత్‌రెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు

## జేసీ సోదరులపై బైరెడ్డి ఘాటు విమర్శలు

( మొదటి పేజీ తరువాయి ) సార్లు కుప్పం తిరిగేలా చేసిన పౌరుషం జగన్‌మోహన్‌రెడ్డిదని ఆయన పేర్కొన్నారు. 175 నియోజకవర్గాల్లో 40కి పైగా స్థానాల్లో తెదేపాకు అభ్యర్థులే కరవయ్యారని, బీఫామ్ ఇచ్చినా తీసుకునే వారే లేరని ఆయన విమర్శించారు. తెదేపా రాష్ట్రంలో ఎక్కడా కనిపించడం లేదని, అది ఎక్కడుందయ్యా అంటే ఏబీఎన్, టీవీ5, ఈనాడుల్లో మాత్రమే ఉందని, అదే వైకాపా గడప గడపలో ఉందని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉందని బైరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ దోపిడీలకు, దొంగతనాలకు జేసీ సోదరులే కేరాఫ్ అడ్రస్ అని, పెద్దపప్పూరు మండలంలో పప్పూరమ్మ దేవాలయ భూములను జేసీ సోదరులు ఆక్రమించుకొని దోచుకుంటే, తాము ఆ ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ తరపున రూ. కోటి వచ్చేలా కృషి చేశామని పేర్కొన్నారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని, వాస్తవాలు తెలిసిన ప్రజలు ఎవరిని ఆదరిస్తారో జేసీ సోదరులు తెలుసుకోవాలని యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.